క్లుప్తంగా

ప్రచారంలో కుటుంబ సభ్యులు



వెలుగోడులో ప్రచారం నిర్వహిస్తున్న శిల్పా శ్వేతారెడ్డి

వెలుగోడు: శ్రీశైలం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి కుటుంబ సభ్యులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఆదివారం వెలుగోడు పట్టణంలో ఎమ్మెల్యే కూతురు శ్వేతా రెడ్డి, గుంతకందాల గ్రామంలో సమీప బంధువు గుండ్రెడ్డి రాఘవరెడ్డి సతీమణి వందన, కూతురు ఇందు, కుమారుడు సాయితేజారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శ్వేతారెడ్డి పట్టణంలోని డీపాల్ స్కూల్ నుంచి ఇంటింటి ప్రచారం ప్రారంభించి ఇందిరానగర్, ఎస్సీ కాలనీలో ఇంటింటా పర్యటించి నవరత్నాలు వివరిస్తూ శిల్పా చక్రపాణిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిలకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గుండ్రెడ్డి రాఘవరెడ్డి, సర్పంచ్ వేల్పుల జయపాల్, ఎంపీటీసీ రాజేష్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.



గుంతకందాలలో శిల్పా బంధువుల ప్రచారం

దారా సుధీర్‌ను గెలిపిద్దాం



ఓటు అభ్యర్థిస్తున్న డాక్టర్ బైరెడ్డి శివారెడ్డి

పగిడ్యాల: నందికొట్కూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్‌ను గెలిపించి అభివృద్ధికి నాంది పలుకుదామని ఇంటింటి ప్రచారంలో డాక్టర్ బైరెడ్డి శివారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. రెండవ రోజైన ఆదివారం పగిడ్యాలలోని బస్టాండు ఏరియా, దేవనగర్ కాలనీ, అంబేడ్కర్ కాలనీ, చెంచుకాలనీ, కృపామందిర్ కాలనీలలో విస్తృతంగా పర్యటించారు. ఓటర్లు ఫ్యాన్ గుర్తుపై మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే పడమర ప్రాతకోటలో మండల సచివాలయ కన్వీనర్ రమేష్‌నాయుడు ఎస్సీ, బీసీ, మైనార్టీ కాలనీలలో ఇంటింటి ప్రచారం చేపట్టి దారా సుధీర్ ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పుల్యాల నాగిరెడ్డి, ఎంపీటీసీలు పగడం గోపాల్, మిద్దె స్వాములు, సర్పంచ్ పెరుమాళ్ల శేషన్న, నాయకులు పల్లె సత్యనారాయణరెడ్డి, భూషిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, నీలంకటేశ్వరరెడ్డి, బాబురెడ్డి, శ్రీనివాసరెడ్డి, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మేలుచేసే మేనిఫెస్టో



మాట్లాడుతున్న మహబూబ్‌బాషా, మునీర్‌బాషా

ఆత్మకూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శనివారం ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో ప్రజలకు, రైతులకు ఎంతో మేలు చేకూరేలా ఉందని వైఎస్సార్‌సీపీ నాయకులు షేక్ మహబూబ్‌బాషా, మునీర్‌బాషా అన్నారు. పట్టణంలోని రైతు సంఘం కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా కింద రూ.16 వేలు ఆర్థిక సాయంతో పాటు ఇప్పుడిచ్చే పథకాలను కొనసాగిస్తామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు రహంతుల్లా, నబి సాబ్, టైగర్‌బాబు, అల్లీసాహెబ్, అన్వర్, జీనూద్, అక్బరుద్దీన్, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శిల్పా

నంద్యాల(వ్యవసాయం): త్రైత సిద్ధాంత తెలుగు ఉగాది క్యాలెండర్‌ను ఆదివారం శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి స్వగృహంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక సమితి సభ్యులు రవిశేఖర్‌రెడ్డి, మునిదాసు, వెంకటేష్, భాస్కర్, శేఖర్, పవన్, ప్రకాష్, నాగన్న, హరికిశోర్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ట

జూపాడుబంగ్లా: మండలంలోని పారుమంచాల గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ఆదివారం వేదమంత్రాల మధ్య ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట వేడుకలను టీటీడీ వేదపండితులు నిర్వహించారు. ఉదయం సుప్రభాతం, యాగశాల, విశేషహోమాలు నిర్వహించారు. అనంతరం మహాపూర్ణాహుతి, కుంభప్రదక్షిణం తదితర కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జగనన్న పాలనలో పల్లెల ప్రగతి బాట

- పార్టీలు మారే పదవుల దొంగల వల్ల నష్టం లేదు
- అభివృద్ధే ధ్యేయంగా పనిచేశాం
- ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి
- మహానంది మండలంలో ఎన్నికల ప్రచారం



తిమ్మాపురంలో అశేష జనం మధ్య ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

మహానంది: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనతోనే పల్లెలు ప్రగతి బాటలో పయనిస్తున్నాయని, సంక్షేమ మార్గదర్శకుడిగా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. మహానంది, శ్రీనగరం, అల్లినగరం, బుక్కాపురం, తిమ్మాపురం, అబ్బీపురం, పుట్టుపల్లె గ్రామాల్లో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే శిల్పాకు బ్రహ్మరథం పట్టారు. ఆయన మాట్లాడుతూ సీఎంగా ఉన్నప్పుడు చంద్రబాబు రాష్ట్రాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయకుండా విస్మరించాడన్నారు. ఎన్నికలొచ్చాయని, ముఖ్యమంత్రి పదవి కోసం అలవిగాని హామీలు ఇస్తున్నాడని, ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు.

పదవుల దొంగలు పార్టీలు మారుతుంటారు

మహానంది మండలంలో కొందరు నాయకులను కుటుంబ సభ్యుల కంటే ఎక్కువగా చూసుకుని అన్ని విధాలుగా అండగా నిలిచి, ఎంత మంచి చేసినా పదవుల కోసం పార్టీలు మారారని, అలాంటి వారి వల్ల తమకు ఎలాంటి నష్టం లేదని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి స్పష్టం చేశారు. రంగురాళ్లు ఎన్నిపోయినా వజ్రాల్లాంటి వారు నా వెంటే ఉన్నారన్నారు. ప్రజలు, కార్యకర్తలు మా బలం అని చెప్పారు. తిమ్మాపురంలో మొన్నటి వరకు నా వెంట ఉన్న నాయకులు పార్టీలు మారినా గ్రామానికి చెందిన మండల యువనేత ఒంటెద్దు వీరారెడ్డి సారథ్యంలో గ్రామంలో మెజారిటీ సాధిస్తామని వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఒంటరిగా సర్పంచ్ ఎన్నికల్లో 616 ఓట్ల మెజారిటీ సాధించారన్నారు.

మహానందిలో అవినీతిని పూర్తిగా రూపుమాపా

మహానంది ఆలయంలో అవినీతిని పూర్తిగా రూపుమాపానని, అభివృద్ధే ధ్యేయంగా పనిచేశానని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. రూ. 3కోట్లు సొంత నిధులతో నందిపార్కు, సుందరీకరణ, ల్యాండ్ స్కేపింగ్ పనులు చేస్తున్నట్లు చెప్పారు. దేవదాయశాఖ నిధులు రూ. 10కోట్లతో 50 వసతి గృహాల నిర్మాణానికి భూమిపూజ, రూ.4.60 కోట్ల టీటీడీ నిధులతో మరో 27 వసతి గృహాల నిర్మాణం జరుగుతుందన్నారు. ఏడాదికి రూ.10కోట్లు దాటని ఆలయ ఆదాయాన్ని రూ. 18 కోట్లు పెంచామని, స్థానికులు ఇది గమనించాలని విజ్ఞప్తి చేశారు. వరుసగా రెండేళ్లు రూ. 15కోట్లు ఆదాయం దాటిందని, మరో ఏడాది దాటితే రీజినల్ జాయింట్ కమిషనర్ హోదాకు అర్హత సాధిస్తుందని చెప్పారు. ఆలయం అభివృద్ధి చెందితే స్థానికులకే లాభం అనేది గమనించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మా మహేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ కేవీఆర్ మహేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ కుంచపు లక్ష్మీనరసమ్మ, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ శశికళారెడ్డి, మండల యువనేత ఒంటెద్దు వీరారెడ్డి, సర్పంచులు చలం చలం శిరీష, మద్దుల లక్ష్మీదేవి, కందుల వరలక్ష్మమ్మ, కల్లె శ్రీలక్ష్మి, శవ్వా శ్రీలక్ష్మి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గాజులపల్లె కిట్టు, సలహా మండలి చైర్మన్ శరభారెడ్డి, ఎంపీటీసీ దైవందిన్నె వెంకటేశ్వర్లు, బూత్ కమిటీల కన్వీనర్ కుంచపు శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ జయసింహారెడ్డి, నాయకులు బాల వెంకటరెడ్డి, మహానంది మనోహర్‌రెడ్డి, కందుల రఘురామిరెడ్డి, తిమ్మాపురం సొసైటీ చైర్మన్ పగడాల నాగరాజు, కుంచపు రవి, నలంద మహేశ్వర రెడ్డి, లక్ష్మీనాథరెడ్డి, నాగశేఖర్‌రెడ్డి, భూమా సుబ్బరామయ్య, తదితరులు పాల్గొన్నారు.



మహానందిలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా

ప్రజా పాలనను గెలిపించుకుందాం



ఎం.లింగాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్

- ఫ్యాను గుర్తుకు ఓటేసి మరోసారి జగనన్నను సీఎంగా చేసుకుందాం
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్

కొత్తపల్లి: ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి ప్రజాపాలనను గెలిపించుకుందామని, మరోసారి జగనన్నను సీఎంగా చేసుకుందామని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్ పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీకి ఓటేయ్యాలని కోరారు. ఆదివారం మండలంలోని ఎం.లింగాపురం, గోకవరం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ అవ్వతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ, అక్క చెల్లెమ్మలకు, అన్న దమ్ములకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధిని వివరించారు. సార్వత్రిక ఎన్నికల్లో గెలిస్తే అమలు చేయబోయే మేనిఫెస్టోను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.

గ్రామాల్లోకి వెళ్తే అభివృద్ధి కనిపిస్తుంది

ప్రతి పక్షాలు రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని అబద్దాలు చెబుతున్నాయని, ప్రతి పక్ష నాయకులు గ్రామాలలోకి వెళ్తే అభివృద్ధి అంటే ఎంటో తెలుస్తుందన్నారు. గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడిందని, వాడవాడలా సీసీ రోడ్లు, గ్రామంలోనే అన్ని ప్రభుత్వ సేవలు అందించేందుకు గ్రామ సచివాలయాలు, ఇంటి వద్దకే సేవలు అందించేందుకు గ్రామ వలంటీర్ వ్యవస్థ, వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌ల ద్వారా గ్రామాల చెంతకే వైద్యం, రైతన్నల శ్రేయస్సు కోసం ఆర్‌బీకే కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజా పాలనను గ్రామాల ముంగిటకు తెచ్చిన దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఇవే కాకా సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందించిన ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్నారు. ప్రజలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వల్ల లబ్ధి చేకూరిందని నమ్మితేనే తనను ఎమ్మెల్యేగా, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇందు కోసం ప్రతి ఒక్కరూ వచ్చేనేల 13న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుపై ఓటువేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సోమల సుధాకర్‌రెడ్డి, నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్దన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగ ఎల్లయ్య, సచివాలయాల కన్వీనర్ పి.నాగలక్ష్మి రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ రామసుబ్బారెడ్డి, సర్పంచులు కలబండి మారెన్న, నక్క విజయ్‌కుమార్, బాల ఎల్లయ్య, ఎంపీటీసీ బాలరాజు, సొసైటీ మెంబర్ అచ్చిరెడ్డి, నాయకులు నాగలక్ష్మిరెడ్డి, నందీశ్వర్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, వెంకటరెడ్డి, మునిరంగ, జయన్న, మాడుగుల శేఖర్, చిమ్మె కృష్ణ, చెన్నయ్య, బాలరాజు, నారాయణ రెడ్డి, మద్దిలేటియాదవ్, సి.శ్రీనివాసులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి కొనసాగుతున్న చేరికలు

ఆత్మకూరు: మండలంలో వైఎస్సార్‌సీపీలోకి చేరికలు రోజురోజుకు భారీగా పెరుగుతున్నాయి. ఆది వారం టీడీపీ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. మండలంలోని వడ్ల రామాపురం గ్రామంలో వంద కుటుంబాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తనయుడు శిల్పా కార్తీక్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి కార్తీక్ రెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ముల్లాసాహెబ్, జాని, అహ్మద్, షబీర్‌అహ్మద్, ముర్షద్‌పీరా, ముళ్లపీరా, ముళ్ల ముస్తఫా, వలీలు మాట్లాడుతూ తాము శ్రీశైలం నియోజకవర్గంలో ఎమ్మెల్యే చక్రపాణిరెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నట్లు చెప్పారు. భారీ మెజార్టీతో ఎమ్మెల్యే శిల్పాను గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రాజమోహన్‌రెడ్డి, పార్టీ నాయకులు కుందూరు శివారెడ్డి, నరసింహారెడ్డి, రాజారెడ్డి, బాలస్వామి యాదవ్, శేషిరెడ్డి, మౌలాలి, శ్రీకాంత్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, పుల్లారెడ్డి, శేషయ్య, గోవింద్, ఎల్‌ఐసీ పుల్లయ్య, సంజీవరెడ్డి, ముస్తఫా, రఘునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

ఆత్మకూరు: మే 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తన అన్న శిల్పా చక్రపాణిరెడ్డిని, నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సోదరి శిల్పా ఉమామహేశ్వరి రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని కురుకుంద గ్రామంలో ఆమె ప్రచారం చేపట్టారు. ప్రతి గడపకు తిరుగుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ప్రజలు అభివృద్ధికే ఓటు వేయాలని కోరారు.



పార్టీలో చేరిన కురుకుంద నాయకులు

వైఎస్సార్‌సీపీలో చేరిక

మండలంలోని కురుకుంద గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మాబాషా, ఎంపీటీసీ కాలం, డాక్టర్ వెంకటేశ్వర్లు, శిల తదితరులు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సోదరి శిల్పా ఉమామహేశ్వరి రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఆమె పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.

అభివృద్ధి కొనసాగాలంటే శిల్పాను గెలిపించాలి



గరీబ్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న శిల్పా మాన్వితారెడ్డి



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సతీమణి శిల్పా భాగ్యలక్ష్మి

ఆత్మకూరు: శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధి కొనసాగాలంటే తన మామయ్య శిల్పా చక్రపాణిరెడ్డిని మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోడలు శిల్పా మాన్వితారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని గరీబ్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ శ్రీశైలం దేవస్థానంలో 5 వేల ఎకరాల దేవస్థాన భూమిని తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే శిల్పాకే దక్కుతుందన్నారు. శనివారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలో కూడా శ్రీశైలం దేవస్థానానికి 5 వేల ఎకరాల భూమిని కేటాయిస్తున్నట్లు చెప్పారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు సయ్యద్‌మీర్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజగోపాల్, వైఎస్సార్‌సీపీ నాయకులు జయకృష్ణ, జెడ్.శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు విజయ్‌చౌదరి, ముత్తుజ, రంగారెడ్డి, రఫిక్, రమణ, చంద్ర, మాబాషా, కరిముల్లా, సురేష్‌రెడ్డి, రబ్బానీ, నూర్ ఇబ్రహీం, సలాం, భాస్కర్, మేరమ్మ, దర్గమ్మ, కమలమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శిల్పాను భారీ మెజార్టీతో గెలిపించండి

ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డిని వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి శిల్పా భాగ్యలక్ష్మి కోరారు. పట్టణంలోని 1వ వార్డులో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కరిముల్లా, సయ్యద్‌మీర్, అబ్దుల్ రసూల్, పార్వతి,షఫీవుల్లాతదితరులు పాల్గొన్నారు.



బుడ్డా శేషారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన రేగడగూడూరు నాయకులు

మళ్లీ జగనే ముఖ్యమంత్రి

వెలుగోడు: రాష్ట్రంలో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డే ముఖ్యమంత్రి అవుతారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బుడ్డా శేషారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శ్రీశైలం నియోజకవర్గంలో శిల్పా చక్రపాణిరెడ్డి భారీ మెజారిటీతో గెలువబోతున్నారన్నారు. ఆదివారం రేగడగూడూరు గ్రామంలో పలువురు కీలక నేతలు బుడ్డా శేషారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. మాజీ సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ తూర్పునాటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ జయచంద్రారెడ్డి సతీమణి లక్ష్మీ తులసమ్మతో పాటు మరో 10 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి కండువాలు కప్పి బుడ్డా శేషారెడ్డి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఇంటింటా ప్రచారం నిర్వహించి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిలను గెలపించాలని కోరారు. బుడ్డా శేషారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమానికి విశేష కృషి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో ఏ ఊరికి వెళ్లినా సీఎం జగన్‌పై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.

వేల్పనూరులో శేషారెడ్డి ప్రచారం

వేల్పనూరు గ్రామంలో బుడ్డా శేషారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీసీ కాలనీలో ఇంటింటికీ వెళ్లి వైఎస్ జగన్ ప్రభుత్వ ఐదేళ్లలో అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎన్నికల్లో శిల్పా చక్రపాణిరెడ్డిని ఎమ్మెల్యేగా, పోచా బ్రహ్మానందరెడ్డిని ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేశం తిరుపం రెడ్డి, నందిరెడ్డిగారి రామిరెడ్డి, కుళాయి స్వామిరెడ్డి, నాగలక్ష్మీరెడ్డి, దేశం శ్రీనివాసరెడ్డి, డాక్టర్ దుబ్బా సాయి ఈశ్వర్ రెడ్డి, వేల్పనూరు సర్పంచ్ సర్దార్ మియ్యా, గాంతి అంకిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చే ఏకైక సీఎం వైఎస్ జగన్

- అధికారం కోసం చంద్రబాబు సాధ్యంకాని హామీలిచ్చాడు
- 14 ఏళ్లలో ఇచ్చిన హామీలను ఎప్పుడూ నెరవేర్చలేదు
- వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో నిరాటంకంగా సంక్షేమ పథకాలు
- ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి



మండ్లెంలో ప్రచారం చేస్తున్న ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి

జూపాడుబంగ్లా: మేనిఫెస్టోలోని ప్రతి హామీని నెరవేర్చిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని మండ్లెం, తంగడంచ, జూపాడుబంగ్లా, 80బన్నూరు, పోతులపాడు, తాటిపాడు, తరిగోపుల, పి.లింగాపురం, పారుమంచాల, తూడిచెర్ల, తర్తూరు, గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లోని ముఖ్యనాయకులను కలిసి ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేయించి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జూపాడుబంగ్లా రమేష్‌రెడ్డి ఇంటివద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ పోచా మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో రైతులు, అన్నివర్గాల ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నాడని తెలిపారు. ఆయన పాలనలో కరోనా వంటి భయంకరమైన పరిస్థితులు నెలకొని ఆర్థిక పరిస్థితి కుదైలైనా ప్రజలకు నిరాటంకంగా సంక్షేమ పథకాలిచ్చారని చెప్పారు. 40ఏళ్ల రాజకీయ చరిత్ర అని గొప్పలు చెప్పుకొనే చంద్రబాబునాయుడు 14ఏళ్ల పాటు సీఎంగా ఉన్నా.. ఇచ్చిన మేనిఫెస్టోలోని హామీలను నెరవేర్చిన దాఖలాల్లేవన్నారు. అధికార దాహంతో నెరవేర్చలేని హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నాడని తెలిపారు. 2014లో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు రైతులను, పొదుపు మహిళలను, నిరుద్యోగులను, ఉద్యోగులను ఏవిధంగా మోసగించాడో ఇప్పటికీ ఎవరూ మర్చిపోలేదన్నారు. చంద్రబాబు మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసిన ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా దారా సుధీర్‌ను గెలిపించాలని కోరారు. సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకుడు బైరెడ్డి మల్లికార్జునరెడ్డి, బైరెడ్డి శివారెడ్డి, కేశవరెడ్డి, పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ కోసిక తిరుమలేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ పోచా జగదీశ్వరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నాగార్జునరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సర్పంచ్ పీఎం నాగిరెడ్డి, ప్రకాశం, విశ్వనాథరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకటరమణ, కరుణాకర్‌రెడ్డి, సర్పంచ్ ఈశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ రవణమ్మ, దినేష్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



తాటిపాడులో నాయకులతో ఎంపీ పోచా, ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్, సీనియర్ నాయకుడు బైరెడ్డి మల్లికార్జునరెడ్డి, బైరెడ్డి శివారెడ్డి

ఇంటివద్దకే పథకాలు అందించిన ఏకైక సీఎం జగన్



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

శ్రీశైలంటెంపుల్: రాష్ట్ర ప్రజల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించిన ఏకైక సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిఅని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎంఏ రజాక్ అన్నారు. ఆదివారం శ్రీశైలం పరిధిలోని పలు ప్రాంతాల్లో మండల వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఇంటింటికి తిరిగుతూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి వివరించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని, ఎమ్మెల్యేగా శిల్పా చక్రపాణిరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో ఎమ్మెల్యే శిల్పా వియ్యంకులు రాజేంద్రరెడ్డి దంపతులు, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు టీఎండి రఫి, అనిల్‌కుమార్‌రెడ్డి, ఎడుకొండలు, కుమార్, ప్రభావతి, కొటమ్మ, విష్ణు, లోకేష్, జిల్లెల లక్ష్మీదేవి, శరత్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని మరోసారి గెలిపించుకుందాం



బండిఆత్మకూరులో ప్రచారం చేస్తున్న మాజీ సర్పంచ్

మహానంది: సంక్షేమ సారథి సీఎం జగన్, అందరికీ అందుబాటులో ఉండే శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిలను మరోసారి గెలిపించుకుందామని బండిఆత్మకూరు మాజీ సర్పంచ్ రాజంరెడ్డి సుజాతమ్మ పిలుపునిచ్చారు. బండిఆత్మకూరు మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సుజాతమ్మ మాట్లాడుతూ శిల్పా చక్రపాణిరెడ్డి అన్ని వర్గాల వారికి ఎంతో మేలు చేశారన్నారు. మాటిస్తే తప్పడని, పేదలకు అండగా నిలిచే మంచి మనసు ఉందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు సీమ రామిరెడ్డి, కడపయ్య గారి సుబ్బారెడ్డి, బాబు, సాబీర్, చాంద్‌బాషా పాల్గొన్నారు.

వివాహ వేడుకలో శిల్పా కార్తీక్‌రెడ్డి

వెలుగోడు: వైఎస్సార్‌సీపీ మండల సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ జగన్ వివాహ వేడుకలో శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తనయుడు శిల్పా కార్తీక్‌రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం స్థానిక వాసవీ కళ్యాణ మండపంలో వధూవరులను ఆశీర్వదించారు.

విద్యుత్ సిబ్బందిపై ఫిర్యాదు

మహానంది: అల్లినగరం గ్రామానికి చెందిన కాశన్న (కాశి) ఈ నెల 10న జరిగిన ప్రమాదంలో విద్యుత్ షాక్‌తో గాయపడ్డాడు. ఎల్‌సీ విషయంలో ఆపరేటర్ రాఘవ, లక్ష్మీనరసయ్యలు సమాచారం లేకుండా చేయడం వల్లే తన భర్త గాయపడ్డాడని, కాశి భార్య సుభద్ర ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు.

అరటితోటలు దగ్ధం

మహానంది: శ్రీనగరం గ్రామానికి చెందిన రైతు చల్లా వేమయ్య సాగు చేస్తున్న అరటి పొలంలో ఆదివారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఎంసీ ఫారం వెళ్లే మార్గంలో ఏటిగడ్డన ఉన్న పొలంలో రెండు ఎకరాలకు పైగా కాలిపోయింది. స్థానికులు వెంటనే నంద్యాల అగ్నిమాపక కేంద్రం సిబ్బందికి సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో రూ. 3లక్షలు నష్టం వాటిల్లినట్లు రైతు వేమయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ మద్దుల లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ నేత బాలవెంకటరెడ్డి బాధిత రైతును పరామర్శించి ధైర్యం చెప్పారు. దీంతో తన పొలంలో ఎకరా పంట కాలిపోయిందని తిమ్మాపురం గ్రామానికి చెందిన ఆటో ఆనంతయ్య వాపోయాడు.

మంచి జరగాలంటే మళ్లీ జగనన్నను ఆశీర్వదించాలి



బీఎస్ఎస్ఆర్ నగర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

- ఏపీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి
- టీడీపీకి ఓటు వేస్తే సంక్షేమ పథకాలన్నీ ఆగిపోతాయి
- సాధ్యమైన హామీలను మాత్రమే సీఎం జగన్ మేనిఫెస్టోలో పెట్టారు

నందికొట్కూరు: ప్రజలకు మంచి జరగాలంటే జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకోవాలని ఏపీ శాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ యవజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని బీఎస్ఎస్ఆర్ నగర్‌లో 5వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ లబ్ధిని వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సిద్ధార్థరెడ్డి మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగనన్న ఇచ్చిన హామీలలో 99 శాతం అమలు చేశారని ప్రజలకు వివరించారు. జగనన్నకు ఓటు వేస్తే సంక్షేమ పథకాలన్నీ కొనసాగుతాయన్నారు. జగనన్న ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. చంద్రబాబు సంపదలు సృష్టిస్తానని చెబుతున్నాడు, ఎలా సంపదను సృష్టిస్తారో ప్రజలకు చెప్పాలన్నారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నమ్మి ఓటు వేస్తే మళ్లీ మోసపోవడమేనని స్పష్టం చేశారు. దోచుకోవడం, దాచుకోవడమే తప్ప ఆయన ప్రజలకు మేలు చేసిన దాఖలు లేవని చెప్పారు. జగనన్న ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలో మహిళలకు పెద్ద పీట వేశారని చెప్పారు. అమ్మ ఒడి రూ. 17 వేలు, రైతు భరోసా రూ. 16 వేలు, వైఎస్సార్ చేయూత ఇలా అన్ని పథకాలను మరింత మెరుగ్గా కొనసాగిస్తారన్నారు. మహిళలకు వైఎస్సార్ సున్న వడ్డీ కింద రూ. 3 లక్షల వరకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మళ్లీ జగనన్న సీఎం అయితే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు విదేశీ విద్యాకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తామన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిలను ఆశీర్వాదించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, ఉర్దూ అకాడమి రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ షకూర్, కౌన్సిలర్లు చిన్నరాజు, సురేష్, నాయబ్, రవూఫ్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మన్సూర్, నాయకులు అబ్దుల్లా(సన), జబ్బార్, రామకృష్ణ, శ్రీకాంత్, ఉపేంద్రారెడ్డి, గోవిందరెడ్డి, నాగేశ్వరరెడ్డి, జగన్ రఫి, లడ్డూ, కుర్వ శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.